**Hall Ticket Number**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

**Q.B. No.** 100945

**Booklet Code : A**

# DL-311-TEL

**Marks : 100**

**Paper-II**

**Time : 120 Minutes**

Signature of the Candidate

Signature of the Invigilator

## అభ్యర్థికి సూచనలు

(జవాబులు పూరించే ముందు దిగువ సూచనలను జాగ్రత్తగా చదవండి)

1. ఈ ప్రశ్న పత్రముతోపాటుగా OMR జవాబు పత్రము విడిగా ఇవ్వబడును. జవాబులను గుర్తించటానికి మరియు అవసరమైన వివరాలను పొందుపరచడానికి దయచేసి OMR జవాబు పత్రము మీద ఇవ్వబడిన సూచనలను చదువుకొని పాటించండి.
2. అభ్యర్థి తనకు యిచ్చిన **'OMR జవాబు పత్రము మీద ముద్రించిన ప్రశ్న పత్రపు కోడ్'** మరియు 'ప్రశ్నపత్రపు కోడ్' **(Booklet Code)** ఒకటే అయినదో లేదో సరిచూసుకొనవలెను.
3. ప్రశ్న పత్రమును పేపరు సీలు చించి తెరిచిన వెంటనే మీరు సరి చూసుకోవలసినవి: *(i)* ప్రతి పేజి మీద ఒకే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D), *(ii)* ప్రశ్నల వరుస సంఖ్య (1-100), *(iii)* పేజీల సంఖ్య మరియు *(iv)* సరైన ప్రింటింగ్. ఏదైనా లోపము ఉన్నచో, పరీక్ష ప్రారంభించిన ఐదు నిమిషాల లోపల దయచేసి ఇన్విజిలేటర్‌కు తెలియపరచి అదే బుక్‌లెట్ కోడ్ గల మరొక ప్రశ్నాపత్రమును అడిగి తీసుకొనవలెను.
4. ఎలక్ట్రానిక్ పరికరాలు - సెల్‌ఫోన్, క్యాలిక్యులేటర్, వాచీలు మరియు మేథమెటికల్/**Log Tables** వంటివి పరీక్షహాలు లోనికి అనుమతించబడవు.
5. **ఏ ప్రశ్నకైననూ ఇచ్చిన సమాధానము తప్పు అయినచో అట్టి ప్రతి ప్రశ్నకు 1/4 మార్కు పొందిన మార్కుల నుండి తగ్గించబడును (1/4 Negative Mark).** ఏదైన ప్రశ్నకు జవాబును గుర్తించక ఆ సంబంధిత సర్కిల్‌ను ఖాళీగా ఉంచినచో ఆ ప్రశ్నకు Negative మార్కు ఉండదు.
6. OMR జవాబు పత్రం మీద సంబంధిత ప్రశ్నా సంఖ్యకు సరి అయిన మీ జవాబును ఆ ప్రశ్నకు తగిన (1)/(2)/(3)/(4) సర్కిల్స్‌లో నీలం లేదా నలుపు రంగు బాల్ పాయింట్ పెన్నుతో నింపాలి. ఒకటి కంటే ఎక్కువ సర్కిల్స్‌ని పూరించినచో అట్టి ప్రశ్న నిరాకరించబడును మరియు దీనిని తప్పు సమాధానముగా పరిగణిస్తారు.
7. ఎట్టి పరిస్థితులలోను ఒకసారి ఇచ్చిన సమాధానము **మార్పుట** నిషేధము.
8. చిత్తుపనిని ప్రశ్నా పత్రములో ప్రత్యేకముగా ఇచ్చిన స్థలమునందు మాత్రమే చేయవలెను.
9. **పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళునపుడు OMR జవాబు పత్రము మరియు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను** ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్ళాలి. లేనిచో క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

This Booklet consists of **17** Pages for **100** Questions **+2** page of Rough Work **+1** Title Page i.e. Total **20** pages

1. నన్నయ భారతావతారికలో తన వివరాల నిలా చెప్పాడు

(1) ఉత్తమ పురుషలో (2) ప్రథమ పురుషలో

(3) మధ్యమ పురుషలో (4) అన్యాపదేశంగా

2. పాదానికి 16 మాత్రల చొప్పున 118 పాదాలుగల సోమన గద్య

(1) నమస్కార గద్య (2) అక్షరాంక గద్య

(3) శరణు బసవ గద్య (4) బసవలింగ గద్య

3. ఎఱ్ఱనగారి అరణ్యపర్వంలో లేని ఘట్టం

(1) ఘోషయాత్రా ఘట్టం (2) ధర్మ వ్యాధుని వృత్తాంతం

(3) సావిత్ర్యుపాఖ్యానం (4) సౌగంధికా హరణం

4. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి.

(1) వేంకటేశ్వర శతకము, వృషాధిపశతకము, శ్రీకాళహస్తీశ్వర శతకము, ఆంధ్రనాయక శతకము

(2) వృషాధిపశతకము, వేంకటేశ్వర శతకము, శ్రీకాళహస్తీశ్వర శతకము, ఆంధ్రనాయక శతకము

(3) వృషాధిపశతకము, ఆంధ్రనాయక శతకము, వేంకటేశ్వర శతకము, శ్రీకాళహస్తీశ్వర శతకము

(4) ఆంధ్రనాయక శతకము, శ్రీకాళహస్తీశ్వర శతకము, వేంకటేశ్వర శతకము, వృషాధిపశతకము

5. ఆంధ్ర మహా భాగవతంలో పంచమ స్కంధ రచయిత

(1) బమ్మెర పోతన (2) బొప్పరాజు గంగన

(3) ఏర్చూరి సింగన (4) వెలిగందల నారన

6. రాచమల్లు కవులనే పేరుగల జంటకవులు

(1) రాచభూపతి, రాచవిట్ఠలుడు (2) నందిమల్లయ, ఘంట సింగన

(3) తిరుపతి వేంకటకవులు (4) వేంకట పార్వతీశ్వర కవులు

7. వేటను విస్తృతంగా వర్ణించిన మొదటి తెలుగు కవి

(1) పినవీరభద్రుడు (2) అనంతామాత్యుడు

(3) కొరవిగోపరాజు (4) కూచిరాజు ఎర్రన

8. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) బసవరపురాణం, నృసింహపురాణం, మార్కండేయ పురాణం, వరాహపురాణం

(2) బసవపురాణం, నృసింహపురాణం, వరాహపురాణం, మార్కెండేయ పురాణం

(3) బసవపురాణం, మార్కెండేయ పురాణం, నృసింహపురాణం, వరాహపురాణం,

(4) బసవపురాణం, వరాహపురాణం, నృసింహపురాణం, మార్కెండేయ పురాణం

9. ఇందూరు కవిరాజుగా ప్రసిద్ధికెక్కినవాడు

(1) బమ్మెర పోతరాజు (2) కొఱవి గోపరాజు

(3) కాకర్ల త్యాగరాజు (4) అనంతామాత్యుడు

10. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

(*a*) వివేక చంద్రికా విమర్శనము (*i*) కాశూరి వ్యాసమూర్తి

(*b*) కవిత్వతత్త్వ విచార విమర్శనము (*ii*) వెన్నేటి రామచంద్రరావు

(*c*) మనువసు చరిత్ర రచనావిమర్శనము (*iii*) కురుగంటి సీతారామయ్య

(*d*) అలంకారతత్త్వ విచారము (*iv*) కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి

(1) (*a*)—(*i*), (*b*)—(*ii*), (*c*)—(*iii*), (*d*)—(*iv*)

(2) (*a*)—(*iv*), (*b*)—(*i*), (*c*)—(*ii*), (*d*)—(*iii*)

(3) (*a*)—(*ii*), (*b*)—(*iii*), (*c*)—(*iv*), (*d*)—(*i*)

(4) (*a*)—(*iv*), (*b*)—(*ii*), (*c*)—(*iii*), (*d*)—(*i*)

11. తెలుగు కావ్యాలకు వ్యాఖ్యానం రాసిన మొదటి తెలుగువాడు

(1) ముద్దరాజు పెదరామన (2) ముద్దరాజు రామన

(3) కోలాచల మల్లినాథసూరి (4) వేదం వేంకటరాయ శాస్త్రి

12. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) మొల్ల, తాళ్లపాక తిమ్మక్క, రంగాజమ్మ, ముద్దుపళని

(2) తాళ్లపాక తిమ్మక్క, మొల్ల, రంగాజమ్మ, ముద్దుపళని

(3) ముద్దుపళని, మొల్ల, రంగాజమ్మ, తాళ్లపాక తిమ్మక్క

(4) తాళ్లపాక తిమ్మక్క, రంగాజమ్మ, మొల్ల, ముద్దుపళని

13. 'బాలరసాలసాల నవపల్లవకోమల కావ్య కన్యకన్' ........... అనే పద్యంగల కావ్యం

(1) దశకుమార చరిత్ర (2) శ్రీమదాంధ్ర మహా భాగవతం

(3) కేయూర బాహు చరిత్ర (4) విక్రమార్క చరిత్ర

14. వెన్నెలను కన్నీటితో పోల్చిన ప్రబంధ కవి

(1) అల్లసాని పెద్దన (2) నంది తిమ్మన

(3) శ్రీకృష్ణదేవరాయలు (4) ధూర్జటి

15. లభ్యమవుతున్న విలాస కావ్యాలలో మొట్టమొదటిది

(1) వసంత విలాసం (2) హార విలాసం

(3) విజయ విలాసం (4) హారి విలాసం

16. ప్రబంధనాయికల క్రమం

(1) గిరిక, వరూధిని, సుభద్ర, దేవదేవి (2) సుభద్ర, దేవదేవి, వరూధిని, గిరిక

(3) వరూధిని, గిరిక, సుభద్ర, దేవదేవి (4) గిరిక, సుభద్ర, వరూధిని, దేవదేవి

17. తెలుగులో నేను అంటూ కథ చెప్పే శిల్పంతో సాగిన మొట్టమొదటి నవల

(1) చదువు (2) మైదానం

(3) బారిష్టర్ పార్వతీశం (4) చివరకు మిగిలేది

18. తెలంగాణాలోని 'ధూల' అనే సామూహిక సంగీత నృత్య రూపకంలోని బాణీతో రాయబడ్డ విప్లవ సాహిత్య గీతం

(1) నరుడో భాస్కరుడా!

(2) ఏంపిల్లో ఎల్దమొస్తవా!

(3) ఊరు మనదిరా ఈ వాడ మనదిరా!

(4) బండెనక బండి కట్టి పదహారు బళ్ళుగట్టి

19. 'ఇల్లాలివై మోహామిత్తువు నాకు' అన్న పద కవి

(1) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు (2) తాళ్లపాక అన్నమాచార్యులు

(3) తాళ్లపాక చిన తిరుమలాచార్యులు (4) క్షేత్రయ్య

20. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

(*a*) త్వమేవాహం (*i*) ఆవంత్ససోమసుందర్

(*b*) వజ్రాయుధం (*ii*) రెంటాల గోపాలకృష్ణ

(*c*) తెలంగాణ (*iii*) ఆరుద్ర

(*d*) సర్పయాగం (*iv*) కుందుర్తి ఆంజనేయులు

(1) (*a*)—(*iv*), (*b*)—(*i*), (*c*)—(*ii*), (*d*)—(*iii*)

(2) (*a*)—(*ii*), (*b*)—(*i*), (*c*)—(*iii*), (*d*)—(*iv*)

(3) (*a*)—(*iii*), (*b*)—(*i*), (*c*)—(*iv*), (*d*)—(*ii*)

(4) (*a*)—(*i*), (*b*)—(*ii*), (*c*)—(*iii*), (*d*)—(*iv*)

21. శ్రీనాథుని కృతుల రచనా క్రమం

(1) శృంగార నైషధం, హరవిలాసం, కాశీఖండం, భీమఖండం

(2) శృంగార నైషధం, హరవిలాసం, భీమఖండం, కాశీఖండం

(3) హరవిలాసం, భీమఖండం, కాశీఖండం, శృంగార నైషధం

(4) శృంగార నైషధం, భీమఖండం, కాశీఖండం, హరవిలాసం

22. పాముల్ని కూడ 'ఎల్లమ్మ' దేవతగా భావించే సంప్రదాయం ఉన్న ప్రాంతం

(1) రాయలసీమ (2) తెలంగాణ

(3) కోస్తాంధ్ర (4) కళింగాంధ్ర

23. చాంద్రమానాన్ననుసరించి రాని పండుగ

(1) సంక్రాంతి (2) ఉగాది

(3) దసరా (4) అట్లతద్దె

24. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) భోజరాజీయము, మనుచరిత్ర, వసుచరిత్ర, విజయవిలాసము

(2) భోజరాజీయము, మనుచరిత్ర, విజయవిలాసము, వసుచరిత్ర

(3) మనుచరిత్ర, భోజరాజీయము, వసుచరిత్ర, విజయవిలాసము

(4) మనుచరిత్ర, వసుచరిత్ర, భోజరాజీయము, విజయవిలాసము

25. 'జుంజప్ప జాతర' ఏ జిల్లాలో ప్రసిద్ధి

(1) ఆదిలాబాదు (2) మహబూబ్ నగర్

(3) అనంతపురం (4) చిత్తూరు

26. 'హింస పాపమని యెంచు దేశమున హిట్లరత్వ మింకెన్నాళ్లు' – అని నిజాంకు వ్యతిరేకంగా ప్రశ్నించింది

(1) దాశరథి (2) సి.నా. రె

(3) కాళోజీ (4) సుద్దాల హనుమంతు

27. 'విప్లవమంటే అర్థం తెలిసినవాడికి పిస్తోలుకు గురియైనవాడే విప్లవవాది' - అన్నది

(1) సి.నా. రె  (2) కాళోజీ

(3) దాశరథి  (4) శేషేంద్ర

28. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) చలం, బసవరాజు అప్పారావు, నాయని సుబ్బారావు, జరుక్ శాస్త్రి

(2) చలం, నాయని సుబ్బారావు, బసవరాజు అప్పారావు, జరుక్ శాస్త్రి

(3) చలం, జరుక్ శాస్త్రి, బసవరాజు అప్పారావు, నాయని సుబ్బారావు

(4) జరుక్ శాస్త్రి, చలం, బసవరాజు అప్పారావు, నాయని సుబ్బారావు

29. 'అంతరంగం అట్టడుగున మాత్రం అంతమందిమీ మానవులమే'- అన్నది

(1) శ్రీశ్రీ  (2) దేవరకొండ బాలగంగాధర్ తిలక్

(3) అడివి బాపిరాజు  (4) శ్రీరంగం నారాయణ బాబు

30. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

| | | | |
|---|---|---|---|
| (*a*) | గుణనిధి | (*i*) | శివరాత్రి మహాత్మ్యం |
| (*b*) | నిగమశర్మ | (*ii*) | కాశీఖండం |
| (*c*) | నిరంకుశుడు | (*iii*) | పాండురంగ మహాత్మ్యం |
| (*d*) | సుకుమారుడు | (*iv*) | నిరంకుశోపాఖ్యానం |

(1) (*a*)—(*ii*), (*b*)—(*iv*), (*c*)—(*iii*), (*d*)—(*i*)

(2) (*a*)—(*i*), (*b*)—(*ii*), (*c*)—(*iii*), (*d*)—(*iv*)

(3) (*a*)—(*ii*), (*b*)—(*iii*), (*c*)—(*iv*), (*d*)—(*i*)

(4) (*a*)—(*ii*), (*b*)—(*i*), (*c*)—(*iii*), (*d*)—(*iv*)

31. 'పెన్నేటి పాట' నాయికా నాయకులు

(1) సింగడు-సింగి (2) రంగడు గంగమ్మ

(3) నారపరెడ్డి-రంగమ్మ (4) అప్పడు-అంకి

32. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) పాండవోద్యోగము, విషాద సారంగధర, వరవిక్రయము, కన్యాశుల్కం

(2) విషాద సారంగధర, కన్యాశుల్కం, పాండవోద్యోగము, వరవిక్రయము

(3) వరవిక్రయము, కన్యాశుల్కం, పాండవోద్యోగము, విషాద సారంగధర

(4) కన్యాశుల్కం, వరవిక్రయము, విషాద సారంగధర, పాండవోద్యోగము

33. 'వచ్చాను, వచ్చాను వ్యాస సంతతి వాణ్ణి' .......... అన్న అభ్యుదయ కవి

(1) శ్రీశ్రీ (2) శివారెడ్డి

(3) ఎన్. గోపి (4) అనిసెట్టి సుబ్బారావు

34. 'పాలింకి పోవటానికున్నట్లు మనసింకిపోవటానికి మాత్రలుంటే ఎంత బావుండు' అన్న స్త్రీవాద కవయిత్రి

(1) ఓల్గా (2) మందరపు హైమావతి

(3) శిలాలోలిత (4) పాటిబండ్ల రజని

35. చిన్నయసూరి దృష్టిలో 'వికృతి' అంటే

(1) సంస్కృత సమేతరము (2) అచ్ఛికము

(3) తత్సమము (4) గ్రామ్యము

36. ఆధునిక కావ్యాలు-నాయికల క్రమం

(1) పూర్ణమ్మ, స్నేహలత, ముసలమ్మ, చంద్రమ్మ

(2) ముసలమ్మ, పూర్ణమ్మ, స్నేహలత, చంద్రమ్మ

(3) స్నేహలత, ముసలమ్మ, పూర్ణమ్మ, చంద్రమ్మ

(4) పూర్ణమ్మ, ముసలమ్మ, స్నేహలత, చంద్రమ్మ

37. చిన్నయసూరి ప్రకారం పెరుగు, కరుగు ఇత్యాదులలోని రేఫ

(1) లఘువు (2) అ లఘువు

(3) పార్శ్వకము (4) లఘ్వలఘువు

38. 'లోపల' అనే పదాన్ని చిన్నయసూరి షష్ఠీ విభక్తి ప్రత్యయంగా పేర్కొన్నప్పటికీ అది తరచుగా కనిపించే విభక్త్యర్థం

(1) సప్తమి (2) షష్ఠి

(3) పంచమి (4) చతుర్థి

39. ముఖము పద్మమువలె వున్నది అనే ఉపమాలంకార వాక్యాన్ని తిప్పి పద్మము ముఖమువలె ఉన్నది అంటే

(1) రూపకము (2) ప్రతీపము

(3) ఉత్ప్రేక్ష (4) పరిణామము

40. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

| | | | |
|---|---|---|---|
| (*a*) | ధారుణీ రాజ్యసంపద మదంబున | (*i*) | భీష్ముడు |
| (*b*) | తనయక పుట్టిననాడ తల్లిచే తండ్రిచే | (*ii*) | ఉదంకుడు |
| (*c*) | పాలిత దుర్నయుండు శిశుపాలుడు | (*iii*) | శకుంతల |
| (*d*) | అరిదిత పోవిభూతి | (*iv*) | భీముడు |

(1) (*a*)—(*iv*), (*b*)—(*i*), (*c*)—(*ii*), (*d*)—(*iii*)
(2) (*a*)—(*iii*), (*b*)—(*iv*), (*c*)—(*ii*), (*d*)—(*i*)
(3) (*a*)—(*ii*), (*b*)—(*iii*), (*c*)—(*iv*), (*d*)—(*i*)
(4) (*a*)—(*iv*), (*b*)—(*iii*), (*c*)—(*i*), (*d*)—(*ii*)

41. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి
(1) మట్టిమనిషి, సహాజ, పుణ్యభూమి కళ్లుతెరువు, కాలాతీతవ్యక్తులు
(2) కాలాతీతవ్యక్తులు, పుణ్యభూమి కళ్లుతెరువు, మట్టిమనిషి, సహాజ
(3) పుణ్యభూమి కళ్లుతెరువు, కాలాతీతవ్యక్తులు, మట్టిమనిషి, సహాజ
(4) కాలాతీతవ్యక్తులు, మట్టిమనిషి, సహాజ, పుణ్యభూమి కళ్లుతెరువు

42. 'అన్ని మందులు ఇక్కడ అమ్మబడును'- ఇది ఏ ఛందస్సులో ఇముడుతుంది
(1) తేటగీతి (2) ఆటవెలది
(3) కందము (4) ద్విపద

43. 'తెలుగు'- త్రిలింగ శబ్దభవంకాదు, తెలుగు శబ్ద సంస్కృతీకృత రూపం 'త్రిలింగ' అన్నది
(1) చిలుకూరి నారాయణరావు (2) కొమర్రాజు వెంకట లక్ష్మణరావు
(3) గంటిజోగి సోమయాజి (4) జి.ఎన్. రెడ్డి

44. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి
(1) కోరాడ రామకృష్ణయ్య, కె.కె. రంగనాథాచార్యులు, గంటిజోగి సోమయాజి, భద్రి రాజు కృష్ణమూర్తి
(2) కోరాడ రామకృష్ణయ్య, భద్రిరాజు కృష్ణమూర్తి, గంటిజోగి సోమయాజి, కె.కె. రంగనాథాచార్యులు
(3) కోరాడ రామకృష్ణయ్య, భద్రిరాజు కృష్ణమూర్తి, కె.కె. రంగానాథాచార్యులు, గంటిజోగి సోమయాజి
(4) కోరాడ రామకృష్ణయ్య, గంటిజోగి సోమయాజి, భద్రిరాజు కృష్ణమూర్తి, కె.కె. రంగనాథాచార్యులు

45. తెలుగులోని హకారాది పదాలు
(1) ఎరవు పదాలు (2) దేశ్యపదాలు
(3) అర్వాచీన పరిణామ రూపాలు (4) వర్ణ వ్యత్యయ రూపాలు

46. సర్వనామ రూపమైన 'నేను'కు బదులు 'నాను' అనే వాడుక గలది
(1) కళింగ మాండలికం (2) రాయలసీమ మాండలికం
(3) కోస్తా మాండలికం (4) తెలంగాణా మాండలికం

47. నైషధ కావ్యానికి మల్లినాథ సూరి రాసిన వ్యాఖ్యానానికి గల పేరు

(1) సర్వంకష (2) సంజీవని

(3) జీవాతు (4) మనోరమ

48. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) సందానితకము, కలాపము, యుగ్మకము, కులకము

(2) యుగ్మకము, సందానితకము, కలాపము, కులకము

(3) కులకము, సందానితకము, కలాపము, యుగ్మకము

(4) యుగ్మకము, కులకము, సందానితకము, కలాపము

49. తెలుగు సాహిత్యంలో 'జీవుడి వేదన' అనే పరిభాషను కల్పించినవాడు

(1) రాయప్రోలు సుబ్బారావు (2) దేవులపల్లి కృష్ణశాస్త్రి

(3) విశ్వనాథ సత్యనారాయణ (4) వేదుల కామేశ్వరరావు

50. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

| | | | |
|---|---|---|---|
| (a) | వడమటి గాలి | (i) | విజయ భాస్కర్ |
| (b) | కుర్చీ | (ii) | వల్లూరి ప్రసాద్ |
| (c) | ఇంటింటి భాగోతం | (iii) | ఎస్.ఆర్ నంది |
| (d) | మరోమొహంజదారో | (iv) | పాటిబండ్ల ఆనందరావు |

(1) (a)—(i), (b)—(iv), (c)—(iii), (d)—(ii)

(2) (a)—(ii), (b)—(iii), (c)—(iv), (d)—(i)

(3) (a)—(iv), (b)—(i), (c)—(ii), (d)—(iii)

(4) (a)—(i), (b)—(ii), (c)—(iii), (d)—(iv)

51. సరైన జంటలను గుర్తించండి

మొల్ల రామాయణంలో ప్రసిద్ధ పద్యాలు

(i) తేనెసోక నోరు తీయనగు రీతి

(ii) నీలమేఘచ్ఛాయ బోలు దేహమువాడు

(iii) నల్లనివాడు పద్మనయనంబులవాడు

(iv) అరుణగభస్తిబింబముదయాద్రిపైఁబొడతేర

(1) (i), (iv) (2) (i), (ii)

(3) (i), (iii) (4) (ii), (iv)

52. అంకాల సంఖ్యనుబట్టి దశరూపకాల క్రమం

(1) ప్రహసనము, భాణము, డిమము, ప్రకరణము

(2) భాణము, డిమము, ప్రకరణము, ప్రహసనము

(3) భాణము, ప్రహసనము, డిమము, ప్రకరణము

(4) డిమము, ప్రకరణము, ప్రహసనము, భాణము

53. ఆంధ్ర కవితా పితామహులు

(*i*) అల్లసాని పెద్దన

(*ii*) కొరవి గోపరాజు

(*iii*) కొరవి సత్యనారాయణ

(*iv*) దగ్గుపల్లి దుగ్గన

(1) (*i*), (*ii*) (2) (*i*), (*iv*)

(3) (*i*), (*iii*) (4) (*ii*), (*iv*)

54. భావకవిత్వంపై తిరుగుబాటుగా శిష్లా రాసిన కవితా సంపుటులు

(*i*) నవమి చిలుక

(*ii*) విష్ణుధనువు

(*iii*) రుధిరజ్యోతి

(*iv*) నూతిలో గొంతుకలు

(1) (*i*), (*iv*) (2) (*i*), (*ii*)

(3) (*i*), (*ii*) (4) (*i*), (*iii*)

55. ప్యారడీ - ప్రక్రియతో ముడిపడినవారు

(*i*) జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి

(*ii*) శ్రీశ్రీ

(*iii*) మాచిరాజు దేవీ ప్రసాద్

(*iv*) ఆరుద్ర

(1) (*i*), (*ii*) (2) (*i*), (*iv*)

(3) (*ii*), (*iv*) (4) (*i*), (*iii*)

56. ప్రభవాది తెలుగు సంవత్సరాలలో క్రమం

(1) యువ-శుక్ల-శ్రీముఖ ప్రజోత్పత్తి (2) శుక్ల-ప్రజోత్పత్తి-శ్రీముఖ-యువ

(3) శుక్ల-శ్రీముఖ-ప్రజోత్పత్తి-యువ (4) శుక్ల-యువ-ప్రజోత్పత్తి-శ్రీముఖ

57. చెంచులు ఆరాధించే దేవతలు

(*i*) పోచమ్మ

(*ii*) గరెలామైసమ్మ

(*iii*) మరిడీమాలక్ష్మమ్మ

(*iv*) చందలూరు మాలక్ష్మమ్మ

(1) (*i*), (*ii*) (2) (*ii*), (*iv*)

(3) (*i*), (*iv*) (4) (*ii*), (*iv*)

58. 'కాటమరాజు కథ' లోని భాగాలు

(*i*) అగుమంచి కథ

(*ii*) బత్తిరన్న కథ

(*iii*) కల్లుప్రతిష్ఠ

(*iv*) మందపోటు కథ

(1) (*i*), (*iv*) (2) (*i*), (*ii*)

(3) (*ii*), (*iii*) (4) (*ii*), (*iv*)

59. నేదునూరి గంగాధరం సేకరించిన సామెతల సంకలనాల పేర్లు

(*i*) పసిడి పలుకులు

(*ii*) వ్యవసాయ సామెతలు

(*iii*) తెలుగు సామెత

(*iv*) తెలుగు సామెతలు

(1) (*i*), (*iv*) (2) (*ii*), (*iv*)

(3) (*i*), (*iii*) (4) (*i*), (*iv*)

60. వీరగాథానాయకులు-ప్రదేశాలు

| | | | |
|---|---|---|---|
| (*a*) | చిన్నపరెడ్డి | (*i*) | కొత్తకోట |
| (*b*) | ఉయ్యాలవాడ నరసింహారెడ్డి | (*ii*) | గోల్కొండ |
| (*c*) | సర్వాయిపాపడు | (*iii*) | బొబ్బిలి |
| (*d*) | తాండ్రపాపారాయుడు | (*iv*) | కోటప్పకొండ |

(1) (*a*)—(*i*), (*b*)—(*ii*), (*c*)—(*iii*), (*d*)—(*iv*)

(2) (*a*)—(*iii*), (*b*)—(*iv*), (*c*)—(*ii*), (*d*)—(*i*)

(3) (*a*)—(*ii*), (*b*)—(*iii*), (*c*)—(*i*), (*d*)—(*iv*)

(4) (*a*)—(*iv*), (*b*)—(*i*), (*c*)—(*ii*), (*d*)—(*iii*)

61. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) ఉత్పత్తివాదము-భుక్తివాదము-అనుమితివాదము అభివ్యక్తివాదము

(2) ఉత్పత్తివాదము అనుమితివాదము-భుక్తివాదము-అభివ్యక్తివాదము

(3) అనుమితివాదము-ఉత్పత్తివాదము-భుక్తివాదము-అభివ్యక్తివాదము

(4) భుక్తివాదము-అనుమితివాదము అభివ్యక్తివాదము-ఉత్పత్తివాదము

62. నిపాత సూత్రాలు

(*i*) కద్రువనాగమాత

(*ii*) వేధపురోధ పురోధసుడు

(*iii*) అత్తునకు సంధి బహుళంబుగానగు

(*iv*) సకారం బుద్రుతంబు

(1) (*i*), (*ii*) (2) (*i*), (*iv*)

(3) (*ii*), (*iii*) (4) (*ii*), (*iv*)

63. తెలుగులోని అరబిక్ భాషాపదాలు

(i) డిస్ట్రిక్టు

(ii) ఖంగార్

(iii) తారీకు

(iv) వంతులు

(1) (i), (iii) (2) (i), (iv)

(3) (ii), (iv) (4) (ii), (iii)

64. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) పాణిని, పతంజలి, వరరుచి, జయాదిత్య వామనుడు

(2) పతంజలి, పాణిని, వరరుచి, జయాదిత్య వామనుడు

(3) పాణిని, వరరుచి, పతంజలి, జయాదిత్య వామనుడు

(4) పతంజలి, వరరుచి, పాణిని, జయాదిత్య వామనుడు

65. లింగబోధక ప్రత్యయ విరహితంగా నామపదాలు వ్యవహరించే భాషలు

(i) తోడ

(ii) కోట

(iii) తుళు

(iv) బ్రాహూలు

(1) (i), (iv) (2) (i), (ii)

(3) (ii), (iii) (4) (ii), (iv)

66. సరైన జంటను గుర్తించండి

(i) చారుదత్తుడు, వసంతసేన

(ii) పద్మావతి, చారుదత్తుడు

(iii) వాసవదత్త, ఉదయనుడు

(iv) వసంతసేన, ఉదయనులు

(1) (i), (ii) (2) (i), (iii)

(3) (ii), (iv) (4) (ii), (iii)

67. రాజశేఖరుని రచనలు

(i) బాల రామాయణం

(ii) రాఘవాభ్యుదయం

(iii) ఛలితరామనాటకం

(iv) బాలభారతం

(1) (i), (ii) (2) (ii), (iii)

(3) (iii), (iv) (4) (i), (iv)

68. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) భామహుడు, వామనుడు, కుంతకుడు, క్షేమేంద్రుడు

(2) భామహుడు, వామనుడు, క్షేమేంద్రుడు, కుంతకుడు

(3) భామహుడు, కుంతకుడు, వామనుడు, క్షేమేంద్రుడు

(4) క్షేమేంద్రుడు, వామనుడు, కుంతకుడు, భామహుడు

69. నాల్గవ గణాద్యక్షరం యతిస్థానంగాగల ఉపజాతి ఛందస్సులు

(*i*) తేటగీతి

(*ii*) ద్విపద

(*iii*) ఆటవెలది

(*iv*) సీసము

(1) (*i*), (*iii*) (2) (*ii*), (*iv*)

(3) (*i*), (*iv*) (4) (*ii*), (*iii*)

70. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

(*a*) దక్షిణమండలం (*i*) దుబ్బనేల

(*b*) ఉత్తరమండలం (*ii*) కాడిమాను

(*c*) మధ్యమండలం (*iii*) పూజా

(*d*) పూర్వమండలం (*iv*) మేడికర్ర

(1) (*a*)—(*i*), (*b*)—(*iv*), (*c*)—(*iii*), (*d*)—(*i*)

(2) (*a*)—(*ii*), (*b*)—(*iii*), (*c*)—(*iv*), (*d*)—(*i*)

(3) (*a*)—(*i*), (*b*)—(*ii*), (*c*)—(*iii*), (*d*)—(*iv*)

(4) (*a*)—(*ii*), (*b*)—(*i*), (*c*)—(*iv*), (*d*)—(*iii*)

71. 'ఈ క్షోణిన్ నినుబోలు సత్కవులు లేరీ నాటి కాలంబునన్'-అని శ్రీనాథుని ప్రశంసించినవారు

(1) పెదకోమటి వేమారెడ్డి (2) అల్లాడ వేమారెడ్డి

(3) అవచి తిప్పయ్య (4) మామిడి సింగన

72. హరిశ్చంద్ర వృత్తాంతంగల మొదటి తెలుగు పురాణం

(1) మార్కండేయ పురాణం (2) బసవపురాణం

(3) వరాహ పురాణం (4) నృసింహ పురాణం

73. సర్వేశ్వర శతకంలో అధికంగా ఉపయోగించిన ఛందస్సు

(1) ఉత్పల చంపకాలు (2) మత్తేభశార్దూలాలు

(3) ద్విపద, మంజరీ ద్విపదలు (4) స్రగ్ధర, మహాస్రగ్ధరలు

74. సింహగిరి వచనాల కర్త

(1) సిద్ధేంద్ర యోగి (2) తాళ్లపాక తిరువేంగళ నాథుడు

(3) యాగంటి లక్ష్మయ్య (4) కృష్ణమాచార్యులు

75. రోకటిపాటలు తరువోజ లయలో ఉంటాయని సూచించిన కవి

(1) పాల్కురికి సోమన (2) పిన్నకోట పెద్దన

(3) మూలఘటిక కేతన (4) నన్నెచోడుడు

76. 'నాగుల చవితి' ఎప్పుడు వస్తుంది

(1) మార్గశిర బహుళ చవితి (2) వైశాఖ శుద్ధ చవితి

(3) కార్తీక శుద్ధ చవితి (4) చైత్ర శుద్ధ చవితి

77. 'స్వాతంత్ర్య రథము'-ఖండ కావ్య కర్త

(1) దువ్వూరి రామిరెడ్డి (2) విశ్వనాథ సత్యనారాయణ

(3) జాషువా (4) రాయప్రోలు

78. విప్లవకావ్యంలో ప్రణయగాథకు స్థానాన్ని కల్పించిన కావ్యం

(1) ఉదయిని (2) అడవి

(3) సర్పయాగం (4) వజ్రాయుధం

79. కళయైన క్రియాపదానికి ఉదాహరణ

(1) రారు (2) వచ్చెను

(3) తినును (4) చేసెను

80. వృత్తాలకు, జాతి పద్యాలకు గల సమాన ధర్మం

(1) మాత్రాగణాలు (2) ప్రాసయతి

(3) అక్షరగణాలు (4) ప్రాసనియమం

81. తెలుగు మధ్య ద్రావిడ ఉపకుటుంబానికి చెందినదని మొదట చెప్పినవారు

(1) పి.యస్. సుబ్రహ్మణ్యం (2) బి.హెచ్. కృష్ణమూర్తి

(3) కోరాడ మహాదేవ శాస్త్రి (4) గంటిజోగి సోమయాజి

82. కాళిదాసు ఋతు సంహారంలో దీర్ఘంగా వర్ణించిన ఋతువు

(1) గ్రీష్మర్తువు (2) వసంత ఋతువు

(3) వర్షర్తువు (4) శిశిరర్తువు

83. శివకవియుగంలో శతక కర్తలు

(*i*) భాస్కరుసేతన

(*ii*) యథావాక్కుల అన్నమయ్య

(*iii*) పాల్కురికి సోమనాథుడు

(*iv*) మల్లియరేచన

(1) (*i*), (*ii*) (2) (*i*), (*iv*)

(3) (*i*), (*iii*) (4) (*ii*), (*iii*)

84. 'యుగేయుగే' 'కలంకలలు'- కావ్య సంపుటాల కర్తలు

(*i*) కుందుర్తి ఆంజనేయులు

(*ii*) ఆలూరి బైరాగి

(*iii*) గోపాల చక్రవర్తి

(*iv*) తిక్కవరపు పట్టాభి రామిరెడ్డి

(1) (*i*), (*ii*) (2) (*ii*), (*iv*)

(3) (*i*), (*iv*) (4) (*i*), (*iii*)

85. రామదాసు కీర్తనలు

(i) ఏ తీరుగ నను దయజూచెదవో

(ii) ఎంతనేర్చినా ఎంత జూచినా

(iii) నను(బ్రోవమని చెప్పవే

(iv) రాగసుధారసపానము జేసి

(1) (i), (iv) (2) (iii), (i)

(3) (ii), (iv) (4) (ii), (iii)

86. మూలద్రావిడంలో ఏకవచన బహువచనాలలో మహదమహత్ భేదం ఉన్నదని భావించిన భాషాశాస్త్రవేత్తలు

(i) భద్రిరాజు కృష్ణమూర్తి

(ii) ఎమెనో

(iii) యూల్స్‌బ్లాక్

(iv) పి.ఎస్. సుబ్రహ్మణ్యం

(1) (ii), (iv) (2) (i), (ii)

(3) (i), (iii) (4) (ii), (iii)

87. సమ, విషమాలంకారాల లక్షణం

(i) అనురూపమైన వాటికి పొత్తుచెప్పటం

(ii) అననురూపమైన వాటికి పొత్తుచెప్పటం

(iii) కోరిన ఫలానికి వ్యతిరేక ప్రయత్నం చేయటం

(iv) ఉత్తరోత్తరం మేలని చెప్పటం

(1) (i), (ii) (2) (i), (iv)

(3) (ii), (iv) (4) (iii), (iv)

88. ఈ క్రింది వానిలో కాలక్రమానుసారిగా సరయిన దానిని గుర్తించండి

(1) వాణ్డు - వాడు - అవ్న్‌త్ - వాన్డు

(2) అవ్న్‌త్ - వాన్డ్ - వాణ్డు - వాడు

(3) వాన్డ్ - వాణ్డు - అవ్న్‌త్ - వాడు

(4) వాడు - అవ్న్‌త్ - వాన్డు - వాణ్డు

89. సంధి పరిచ్ఛేదంలో చెప్పిన సంధిక్రమం

(1) ఉత్వసంధి, యడాగమసంధి, ఇత్వసంధి, అత్వసంధి

(2) ఇత్వసంధి, యడాగమసంధి, ఉత్వసంధి, అత్వసంధి

(3) ఉత్వసంధి, యడాగమసంధి, అత్వసంధి, ఇత్వసంధి

(4) అత్వసంధి, ఉత్వసంధి, ఇత్వసంధి, యడాగమసంధి

90. తత్సమ పరిచ్ఛేదంలోని ప్రస్తావనాంశాల క్రమం

(1) ఆమంత్రణ విధులు, విభక్తుల ప్రస్తావన, అజంత శబ్ద తత్సమీకరణ, హలంత శబ్ద తత్సమీకరణ

(2) విభక్తుల ప్రస్తావన, అజంత శబ్ద తత్సమీకరణ, హలంత శబ్ద తత్సమీకరణ, ఆమంత్రణ విధులు

(3) విభక్తుల ప్రస్తావన, ఆమంత్రణ విధులు, అజంత శబ్ద తత్సమీకరణ, హలంత శబ్ద తత్సమీకరణ

(4) విభక్తుల ప్రస్తావన, హలంత శబ్ద తత్సమీకరణం, అజంత శబ్ద తత్సమీకరణం, ఆమంత్రణ విధులు

91. వేమనది శ్రుత పాండిత్యమని నమ్మిన విమర్శకుడు

(1) రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ (2) వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రి

(3) ఆరుద్ర (4) ఎ.డి. క్యాంబెల్

92. ఎన్. గోపి నానీల ప్రక్రియను ప్రారంభించిన సంవత్సరం

(1) 1996 (2) 2000

(3) 1995 (4) 1997

93. భావకవులలో 'శశికళ' - వీరి ఊహా ప్రేయసి

(1) అడవి బాపిరాజు (2) వేదుల సత్యనారాయణ

(3) విశ్వనాథ సత్యనారాయణ (4) రాయప్రోలు సుబ్బారావు

94. నీవే నాదానివి, నీవే, నా, దానివి ఇందులోని అలంకారం

(1) యమకం (2) ఛేకానుప్రాసం

(3) లాటానుప్రాసం (4) వృత్త్యనుప్రాసం

95. సందర్భాన్ని బట్టి ప్రాచీనమైన అంతటిని శిల్పం దృష్టితో మెచ్చుకొన్నప్పటికీ వస్తు దృష్టితో తిరస్కరించినవారు

(1) రాయప్రోలు (2) దాశరథి

(3) శ్రీశ్రీ (4) సి.నా. రె

96. చందాల కేశవదాసుగారి గీతాలు

(*i*) పరబ్రహ్మ పరమేశ్వర

(*ii*) మీరజాలగలడా

(*iii*) భలేమంచి చౌకబేరము

(*iv*) గుత్తివంకాయ కూరోయ్ .. బావా

(1) (*i*), (*iii*) (2) (*i*), (*ii*)

(3) (*i*), (*iv*) (4) (*ii*), (*iv*)

97. అరిస్టాటిల్‌తో సంబంధమున్నది

(i) ట్రాజెడీ

(ii) ఫార్స్

(iii) కామెడీ

(iv) కెథార్సిస్

(1) (i), (iii), (iv) (2) (i), (iv), (ii)

(3) (i), (ii), (iii) (4) (ii), (iv), (iii)

98. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

| | | | |
|---|---|---|---|
| (a) | హంపి నుండి హరప్పావరకు | (i) | జాషువా |
| (b) | అనంతం | (ii) | బోయి భీమన్న |
| (c) | నాకథ | (iii) | శ్రీశ్రీ |
| (d) | పాలేరు నుండి పద్మశ్రీ వరకు | (iv) | తిరుమల రామచంద్ర |

(1) (a)—(i), (b)—(ii), (c)—(iii), (d)—(iv)

(2) (a)—(ii), (b)—(i), (c)—(iv), (d)—(iii)

(3) (a)—(iv), (b)—(iii), (c)—(i), (d)—(ii)

(4) (a)—(i), (b)—(iv), (c)—(iii), (d)—(ii)

99. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

| | | | |
|---|---|---|---|
| (a) | వాక్ + మయం = వాఙ్మయం | (i) | శ్చుత్వసంధి |
| (b) | నై + అక = నాయక | (ii) | జశ్త్వసంధి |
| (c) | సత్ + జన = సజ్జన | (iii) | అయవాదేశ సంధి |
| (d) | జగత్ + ఈశ = జగదీశ | (iv) | అనునాసిక సంధి |

(1) (a)—(iv), (b)—(ii), (c)—(iii), (d)—(i)

(2) (a)—(i), (b)—(iv), (c)—(ii), (d)—(iii)

(3) (a)—(iv), (b)—(iii), (c)—(i), (d)—(ii)

(4) (a)—(i), (b)—(ii), (c)—(iii), (d)—(iv)

100. ఈ క్రింది వానిలో సరయిన జంటను గుర్తించండి

| | | | |
|---|---|---|---|
| (a) | తిరుగుబాటు మా వేదాంతం | (i) | చెరబండ రాజు |
| (b) | ఇంటింటా చీకటే ప్రతికంటా కన్నీరే | (ii) | గురజాడ |
| (c) | వర్ణధర్మమధర్మధర్మంబె | (iii) | కృష్ణశాస్త్రి |
| (d) | దిగిరాను దిగిరాను దివి నుండి భువికి | (iv) | శ్రీశ్రీ |

(1) (a)—(i), (b)—(ii), (c)—(iii), (d)—(iv)

(2) (a)—(i), (b)—(iv), (c)—(ii), (d)—(iii)

(3) (a)—(iv), (b)—(ii), (c)—(iii), (d)—(i)

(4) (a)—(iv), (b)—(i), (c)—(ii), (d)—(iii)

Space for Rough Work

## Space for Rough Work